జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 16 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6



## చనిపోయిన వ్యక్తి ఖాతాలో రూ.3 లక్షల నగదు స్వాహా

- పలు దపాలుగా ఫోన్ ఫేం ద్వారా నగదు విత్ డ్రా
- సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కేసు నమోదు



**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):** చనిపోయిన వ్యక్తి ఖాతా నుంచి ఫోన్ ఫేం ద్వారా పలు దపాలు గా నగదు విత్ డ్రా చేసి, కాజేసిన సంఘటన సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సత్తుపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సత్తుపల్లి పట్టణ పరిధిలోని హనుమాన్ నగర్ కు చెందిన శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్ వాటర్ బాటిల్ ఫ్యాక్టరీ లో

మిగతా 2 లో...





రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

# పరిసరాల పరిశుభ్రతతో... మెరుగైన ఆరోగ్యం

- నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలి
- ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడు తూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.గోల్లపాడు ఛానల్,లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని,రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా

మిగతా 2 లో...



# మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- స్వదేశీ వస్తు వినియోగం తోటే దేశ అభివృద్ధి తుమ్మల యుగేందర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శనివారం స్థానిక భక్త రామదాస్ కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం@ 150 కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగేందర్ పాల్గొన్నారు.రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ మరియు గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1156 విగ్రహాల ప్రదర్శన, 156 చరకాల ప్రదర్శన నిర్వహించి,ఖమ్మం జిల్లా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు, అలాగే భారతదేశ

మిగతా 2 లో...



# జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం – ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని,మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు.చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు. దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన

మిగతా 2 లో...

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి...)

గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు.ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు.మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్స్యకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార



సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు.చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వ్యక్తి ఖాతాలో రూ.3 లక్షల నగదు స్వాహా

(మొదటి పేజీ తరువాయి...)

ఉద్యోగిగా పనిచేసిన ఆలేటి ప్రసాద్ (45) ఇటీవల మూడు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా,స్థానిక బ్యాంక్ లో ఆలేటి ప్రసాద్ కు చెందిన బ్యాంక్ అకౌంట్ ను ఫోన్ పే ద్వారా రూ. 3 లక్షల రూపాయలు పలు దపాలు గా విత్ డ్రా చేయగా,ప్రసాద్ కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక బ్యాంకు వెళ్లి నగదు విత్ డ్రా చేసేందుకు ప్రయత్నించగా అకౌంట్లో ఉన్న నగదు బదిలీ అయినట్లు బ్యాంకు మేనేజర్ తెలపగా,వారి కుటుంబ సభ్యులు వెంటనే సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు మెయిన్ రోడ్ నందు గల ఈ నేల 1వ తేది న ఆన్లైన్ మనీ ట్రాన్స్ఫర్ కేంద్రం నుంచి రూ.48.వేలు నగదు విత్ డ్రా చేసిన సమయంలో సీసీ కెమెరాలు నమోదైన ఛాయాచిత్రం ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి



(మొదటి పేజీ తరువాయి...)

స్వతంత్రం మరియు వందేమాతర గీతం విశిష్టతను తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ నేటి యువకులే రేపటి పౌరులు భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉంది అని అన్నారు.యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ తన అభిప్రాయంలో ఈ దేశం నుండి బ్రిటిష్ వాళ్ళని పారితోలితే మనకు స్వతంత్రం వచ్చినట్టు కాదు వారు మనకి అలవర్చినటువంటి బ్రిటిష్ సంస్కృతిని ప్రారంభోలినాడే అసలైన భారత దేశ స్వతంత్రం వచ్చిందని తెలిపినట్టుగానే నేడు మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తు వినియోగించాలని పిలుపునిచ్చారు. అలాగే దేశ యువత నేడు పాశ్చాత్త కల్చర్ లో మగ్గుతూ మత్తుకు బానిస అవుతుందని అటువంటి చెడు అలవాట్లకి దూరంగా ఉంటూ దేశ అభివృద్ధికి సంస్కృతి సంప్రదాయాలకు పీఠం వేయాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి,మహిళా సభ్యురాలు లక్ష్మి, గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్,ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్,వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్,సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అప్సర్,స్టేట్ సెక్రటరీ మదన్మోహన్,ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక,ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి ,సంతోష్ రెడ్డి, అడ్వైజర్ దయాకర్ రెడ్డి, అనిపర్తి శ్రీకాంత్,రాజ్ కుమార్, షేక్ ఖలీల్,మోత్కూరు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి...)

అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు.ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు.అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు.అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక





సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా.గణేష్, డా.సీతారాం, డా.వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో మెరిసిన 'పొంగులేటి బ్రదర్స్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో శనివారం జరిగిన పలువురు ప్రముఖుల కుటుంబ వివాహ మహోత్సవాల్లో పొంగులేటి బ్రదర్స్ మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తమ సతీమణులతో కలిసి రెండు వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఎంఎంఆర్ గార్డెన్స్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చిన్న కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఇద్దరు సోదరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.నిండు నూరేళ్లు ఆనందంగా,చల్లగా జీవించాలి" అంటూ దీవెనలు అందించారు.అదేవిధంగా లక్ష్మిగార్డెన్స్ లో జొన్నలగడ్డ రవి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు.కుటుంబ సభ్యులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ఎస్ఆర్ & బీజిఎన్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కోటి దీపోత్సవంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపోత్సవానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కారం చేశారు.



# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

- రోగులకు పాలు, పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసిన దయానంద్





**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మ దిన వేడుకలను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచు కొని మంత్రి తుమ్మలకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజ కీయ పోరాటంలో ఎక్కడ రాజీ పడలే దని, మచ్చలేని మహనీయుడు అని,రాష్ట్ర ప్రజలకు ఏమి కావాలి అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేకుండా,అభివృద్ధి ఆయుధంగా, తన రాజకీయ జీవితాన్ని అభివృద్ధి కోసం దార పోసారని తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరు పుకోవాలని,రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని వారికి దేవుడు మంచి ఆరోగ్యం అష్టైశ్వర్యాలు అందించి, భవిష్యత్తులో ఇంకా మంచి పనులు చేయాలని మనస్ఫూర్తిగా కోరి నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, మట్టా చెన్నారావు,గొర్ల మారి రామ్మో హన్ రెడ్డి,కమల్ పాషా, దూదిపాల రాంబాబు, యూనిస్, శివ వేణు,గాదె చెన్నారావు, పూవాళ్ల ఉమ, రామా రావు, షరీఫ్,మానుకోట ప్రసాద్, కోల గట్ల చెన్నారావు,కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,తుమ్మల అభిమా నులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ విజయోత్సవ వేడుకలలో యాదవ సంఘం



**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ 24,729 అత్య ధిక ఓట్లు మెజారిటీ రావడంతో, పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా రింగ్ సెంటర్లో స్వీట్లు పంచుతూ, బాణసంచా పేల్చుతూ, ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ,పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ మన కులం లో ఒక వ్యక్తి ఇంత మెజా రిటీ వచ్చి,ఎమ్మెల్యే స్థాయికి వెళ్ళటం ఆదర్శనీయమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి మన యాదవ సంఘం అభ్యర్థిని ఎన్నుకొని టికెట్ ఇవ్వటం మన అందరి అదృష్టమని, నవీన్ యాదవ్ ముందు ముందు ఉన్నతమైన పొజిషన్లోకి వెళ్లి,ఇంకా ఎంతో సేవలు చేయాలని అందరం మనస్ఫూర్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సింగ రేణి నాయకుడు నేలపాల రామారావు,బిజ్జ, కోటి,జంగా సత్యనారాయణ, నూతల కంటి పెద్దిరాజు,దూదిపాల నరసింహారావు ,కాలంగి గురవయ్య,జో నబోయిన రామకృష్ణ,సత్తుపల్లి యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.ఖమ్మం గొల్లగూడెం ఏజీహెచ్ఎస్ లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీని వాస రెడ్డి మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాల నకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1875 నవంబర్ 15న జార్ఖండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించి,ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.బిర్సా ముండా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన నాయకుడని,ఆయన ధైర్యం,త్యాగం కారణంగా ఆదివాసీలు ఆయనను బిర్సా భగవాన్ గా ఆరాధిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న జన్జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించడం గర్వకారణమని వివరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి , ఖమ్మం,వైరా ఏటిడి ఓలు,ఏసీఎంఓ.,ఎస్సిఆర్పి పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయ బృందం,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని జవహర్ నగర్ లోని చీమకుర్తి రత్నం, కమల వారికి నిరుపేదలవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినారు. శని వారం వారి గృహ ప్రవేశానికి సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు నిర్మాణం పూర్తి చేసిన ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలను ఎంపిక చేసి వారు నిర్మించుకున్న ఇల్లు పూర్తి అవ టంతో ఎంతో ఆనందంగా ఉందని, సొంతింటి కల నెరవేర్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జవహర్ నగర్ కాలనీలో గుంజా స్వామి సత్యవతి వారి కుమార్తె ఉమ శ్రీ,సాయి ప్రశాంత్ వివాహం జరగగా వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,దొడ్డ శ్రీను,తోట సుజలా రాణి,దూది పాల రాంబాబు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్,కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జర్పుల సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నరేష్ ను వెంటనే శిక్షించాలి

- పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. జానకి.



**కారేపల్లి, నవంబర్ 15, ప్రజాజ్యోతి :** ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. జానకి శనివారం ఒక ప్రకటనలో అన్నారు. సింగరేణి మండలం గేట్ రేల కాయల పెళ్లికి చెందిన చెందిన జరపల సం దీప్తి(20) ను ఆ ప్రాంతంలో ఆర్ఎంపి గా పనిచేస్తున్న నామ నరేష్ ప్రేమ పేరుతో వంచించి ఆమెను మోసం చేసి చనువు గా ఉండి ఇద్దరు కలిసి దిగిన ఫోటోలతో అమ్మాయిని బ్లాక్ మెయిల్ చేస్తూ మానసిక వేధింపులకు బెదిరింపులకు గురి చేస్తూ అమ్మాయి జీవితంతో చెలగాటం ఆడుకున్నాడు, అంతటితో ఆగకుండా తన వద్ద ఉన్న ఫోటోలను తన ఫ్రెండ్స్ కు సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టడం మూలంగా పరు వుతో తీవ్ర ఆవేదనకు గురి అయ్యి పురుగుల మందు త్రాగి శుక్రవారం ఆత్మ హత్య చేసుకుంది. గతంలో ఈ విషయంలో అతనిపై కేసు నమోదైన తన ప్రవ ర్తనలో మార్పు రాకపోగా అమ్మాయిని నానా వేధింపులకు గురి చేసినాడు. సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నామా నరేష్ ను వెంటనే అరెస్టు చేసి ఎస్టి ఎస్సి అట్రాసిటీక్ కేసు అతనిపై నమోదు చేసి కఠినంగా శిక్షించి, సందీప్తి తల్లిదండ్రు లకు ప్రభుత్వం ద్వారా తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఖమ్మం జిల్లా కమిటీ తరపునడిమాండ్ చేస్తున్నా మని ఆమె తెలిపారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహించిన పోటీలలో సత్తా చాటిన త్రివేణి విద్యార్థులు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక భారతదేశాన్ని జాగృతం చేసిన వందేమా తరం జాతీయ ఐక్యత అనే అంశం పైన యువజన కాంగ్రెస్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ తెలంగాణ నెహ్రూ జయంతి మరియు వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన వ్యాసర చన పోటీలో పదోతరగతి చెందిన నిహారిక, హరిచందన, 9వ తరగతి చెందిన బేబీ శ్రీ, పూజ శ్రీ, మరియు ఎనిమిదో తరగతి చెందిన హరిచరణ్, స్పందన విజేతలకు నిర్వహకుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీ లలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేం ద్రప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు నేడు కౌన్సిలింగ్ క్లాసులు ప్రారంభం

- కోఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర



**మధిర ప్రజా జ్యోతి:** స్థానిక మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంబేద్కర్ అధ్యయన కేంద్రం LSC 094 నందు నేటి నుండి 1,3,5 సెమిస్టర్ విద్యా ర్థులకు కౌన్సిలింగ్ తరగతులు ప్రారం భమవుతాయని మధిర అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం.ఇందిర శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు ఇంట్రడక్షన్ ప్రోగ్రాం (పరిచయ కార్యక్రమం) మరియు కౌన్సిలింగ్ తరగతులకు హాజరు అవ్వాలని ఆమె కోరారు.

# మూగ జీవాలు కూడా త్రాగలేని ఉప్పు నీరు తాగుతున్న ప్రజలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:**ఎర్రుపాలెం శివారు కేసిరెడ్డిపాలెం గ్రామంలో తాగునీటి సమస్యలతో బాధపడుతున్నారు ఇనగాలిరాజుదేవర్లపాడుకట్లే రు మధ్య మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ ఏడాదికి పైగా పాడై ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం వల్ల ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, కచవరం, కొత్తపాలెం, కొత్తగోపారం, రామపురం, రెమిడిచర్ల సహా పలు గ్రామాలు తీవ్రమైన తాగునీటి దుర్భిక్షంతో అల్లాడుతున్నాయి.గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాగునీరు కోసం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి క్యాన్లలో నీరు మోసుకుని రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని తాగునీరు వ్యాపారం చేసే కొందరు ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కేసిరెడ్డిపల్లి గ్రామం అత్యంత దయనీయ స్థితిలో ఉంది. గ్రామంలో మూగ జీవాలు కూడా తాగడానికి ఇష్టపడని ఉప్పు నీరు, క్లోరైడ్ నీరు ప్రజలకు అందుతుంది. ఈ కలుషిత నీరు తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు రోజురోజుకు భయంతో, ఆందోళనతో జీవిస్తున్నారు.అధికారులు మాత్రం సంవత్సరకాలంగా ఈ సమస్యను పట్టించుకోకుండా చేతులు జోలికే పెట్టలేని పరిస్థితి. వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీటి సమస్య నుండి ప్రజలను తప్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.మరమ్మతులు పూర్తయ్యే వరకు గ్రామాలకి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రామవాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాధలను వెల్లడించారు.

## మాధారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కారేపల్లి, నవంబర్ 15, ప్రజాజ్యోతి :** రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాల భరోసా కల్పిస్తుందని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం సింగరేణి మండలం మాధారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పాలకవర్గం ప్రారంభించింది. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మొక్కజొన్న పంట అధికంగా పండిస్తున్న మాధారం ప్రాంతంలో కొనుగోలు కేంద్రం కావాలని సొసైటీ పాలకవర్గం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టి తెచ్చి ఎమ్మెల్యే సహకారంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో విశ్వనాధపల్లి, మాధారం, ఎర్రబోడు, సింగరేణి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కొత్తూరి రామారావు, కార్యదర్శి బల్లు హనుమంతరావు, ఏఈవో చంద్రకళ, మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, రైతు ప్రతినిధులు బానోత్ రాంమూర్తి , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి అప్పారావు, రైతు నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, రైతులు భాగం వెంకటప్పారావు, భాగం నాగేశ్వరరావు, కాసాని లక్ష్మి నారాయణ, పాపినేని నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, రఘు, మంకిన్ని చిన్న సైదయ్య, పిల్లలమర్రి వీరన్న, జాటోత్ వీరన్న, కుర్ర శ్రీను, గుర్రం నర్సింహారావు, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

- జవ్వాజి ఆనందరావు



**మధిర ప్రజా జ్యోతి :**మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులను నక్కులూరి స్వప్న-19 500వి వెంకటేశ్వర్లు-17500కి మధిర రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చెక్కులు పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన ఆయన అన్నారు. ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి , మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి తది తరులు పాల్గొన్నారు.

## రోషన్ శ్యామ్ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



**మధిర ప్రజా జ్యోతి :**ఎమ్మార్పీఎస్ మధిర మండలం ఇంచార్జ్ పార్శపు ఎనుక మాదిగ గారి మనవడు రోషన్ పుట్టినరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ అనాధాశ్రమం నందు వృద్ధులు మతిస్థిరం లేని వాళ్ళకి అన్నదాన ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాయవరపు దాసు, మాదిగ గారు మేష పోగు ఇర్మియ మాదిగ గారు,కూరపాటి సురేష్ మాదిగ గారు కుటుంబ సభ్యులు పార్శపు రాకేష్ సింధు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్
- పోస్టర్ ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల "మా" కాంప్లెక్స్ హాల్ లో ఈనెల 20వ తేదీన జరగనున్న ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు.మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాయుడుపేట వద్ద గల బీబీఎం స్కూల్లో మహాసభ పోస్టర్ ను ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు శనివారం ఆవిష్కరించారు. కాంతారావు మాట్లాడుతూ...విద్యారంగ సమస్యలపై గత 55 ఏళ్లుగా అలుపెరగకుండా పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐ మహాసభలు ఖమ్మం రూరల్ మండలంలో మొట్టమొదటిసారి జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు.ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసిన వారు ఆయా రంగాల్లో జీవితంలో ఉన్నత స్థితికి వెళ్లారని,సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్నారని అటువంటి క్రమశిక్షణ గల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు అన్నివిధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు శీలం ఉమేష్,గాదె వరుణ్ కుమార్,మండల నాయకులు నవదీప్,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## నవ శకం ఆధ్వర్యంలో వృద్ధులకు, దుప్పట్లు పంపిణి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:**ఎర్రుపాలెం మండల కేంద్రంలో గల కరుణ నివాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి చలి ఎక్కువ కావడంతో నవ శకం ఫౌండేషన్, వృద్ధులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, నవశకం ఎర్రుపాలెం మండల ఇన్చార్జి మారబత్తుల మోహన్ రావు, నవశకం ప్రధాన కార్యదర్శి, సగుర్తి వెంకటేష్, ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణ అధ్యక్షులు దేవరకొండ సుధాకర్, కోశాధికారి అక్కుల రావు, ట్రెజరర్ , కూరపాటి రాజేష్, నవ సకం, సలహాదారుడు బలుగూరి వెంకయ్య, మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు

## బాలుర అండర్ 17 ఖో ఖో ఛాంపియన్స్ గా నిలిచిన మధిర మండల క్రీడాకారులు



**మధిర ప్రజా జ్యోతి :**వి.ఎం. బంజర జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-17 బాలుర ఖో ఖో పోటీలలో మధిర మండల జట్టు అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా ఛాంపియన్లుగా నిలిచింది. ఫైనల్ పోరులో మధిర మండలం జట్టు తిరుమలపాలెం మండలాన్ని ఉత్కంఠభరితంగా ఓడించి విజేతగా రాణించింది.విజేత క్రీడాకారులకు ట్రోఫీని ఘనంగా ప్రదానం చేశారు. ఈ విజయానికి కోచ్, మేనేజర్లుగా సైదులు, ప్రవీణ్, కోటి, అనురాధ గార్లు కీలక పాత్ర పోషించారు. క్రీడాకారులు కష్టపడి విలువైన ప్రదర్శనతో మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.జి.ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ మరియు మధిర మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. చిన్ని సీనియర్ వ్యాయామ చైతన్య విజేత జట్టును అభినందిస్తూ, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మార్పీఎస్ కు అండగా ఉంటా

- పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి
- డిల్లీ పర్యటనకు నలభై వేలు ఆర్థిక సాయం



**తిరుమలాయపాలెం, నవంబర్ 15, ప్రజా జ్యోతి :**ఎమ్మార్పీఎస్ శ్రేణులకు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో శనివారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా మాదిరిపురం గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం పలు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పిండిప్రోలు మీదుగా వేదుళ్ళచెరువు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళను తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ శ్రేణులు స్వయంగా కలిశారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17న పద్మశ్రీ మంద కృష్ణమాదిగ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లేందుకు ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేయాలని ఎమ్మార్పీఎస్ కన్వీనర్ గోవింద సురేష్, బీరోలు గ్రామానికి చెందిన చింతిరాల నాగభూషణం, లపంగి రాములు కోరగా సానుకూలంగా స్పందించిన కందాళ ఉపేందర్ రెడ్డి నలభై వేల రూపాయలను తక్షణమే ఆర్థిక సాయంగా అందించారు. గతంలో కూడా డిల్లీ వెళ్లేందుకు సహకారం అందించానని, భవిష్యత్ లో కూడా తోడ్పాటునిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు మంచా నాయక్, ఆర్మీ రవి, కీసర సంకీర్తన్ రెడ్డి, ఇస్లావత్ రవి, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

# అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న వేసుకోవద్దు

**• వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :యాసంగిసీజన్ కి గాను విత్తన మొక్కజొన్న పంట వేసి రైతులకి సీడ్స్ ఏజెంట్స్ దగ్గర తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య రైతులకు వివరించారు. శనివారం మండల కేంద్రంలోనీ మొక్కజొన్న కల్లాల దగ్గరికి వెళ్లి పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు. ఏజెంట్ తప్పకుండా లోకల్ వారబయటవారా ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలని, లోకల్ వారైతే వారి ఇంటి అడ్రస్ సులభంగా తెలుస్తుందని తెలిపారు. విత్తనాలు వేసేటప్పుడు మీ కంపెనీ సిబ్బంది దగ్గరుండి విత్తనాలను వేయించాలని వారానికి ఒకసారి రైతు పొలం దగ్గరకు వెళ్లి సలహాలు సూచనలు ఇవ్వాలని అదేవిధంగా పొలంలో ఏమైనా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి అంటే రైతుకి వెంటనే వివరించాలని చెప్పారు, విత్తన మొక్కజొన్న వేసే రైతులు తప్పకుండా ముడు జింకు ఎకరాకు 20 కేజీలు వేసుకోమని చెప్పాలన్నారు. విత్తన మొక్కజొన్నకు ఎక్కువ ఎరువులు వేస్తారు. జింకు లోపం ఉంటే వేసిన ఎరువులు సగం వృధా అవుతాయి కనుక మన పిఏసిఎస్ సొసైటీలో జింకు అందుబాటులో ఉంటుంది కనుక సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి టాకాలింగ్ సమయానికి వేయించాలని లేకపోతే దిగుబడి సగానికి సగం తగ్గి రైతులు నష్టపోతారన్నారు. రైతులకు ఇచ్చే కలుపు మందులు,పురుగు మందులు తప్పకుండా లోకల్ ఉన్న పురుగుమందుల షాపులు వద్ద మాత్రమే తీసుకోవాలని లేదా మీరే పురుగు మందుల లైసెన్స్ తీసుకొని రైతులకు ఇవ్వవచ్చన్నారు.రైతు నుండి మీరు అగ్రిమెంట్ ఎలా తీసుకుంటున్నారో అలాగే రైతుకు కూడా తప్పకుండా అగ్రిమెంట్ ఇవ్వాలని చెప్పారు. వ్యవసాయ పట్టభద్రులను నియమించుకొని రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులు పంట కోత తరువాత ఎంత దిగుబడి వచ్చినది అన్న రసీదు ఇచ్చిన 10 రోజులలోపు రైతు ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. ఏజెంట్స్ రైతుకు నష్టం జరిగే పని ఏమి చేసినా చట్టపరంగా వారి మీద చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పైన చెప్పిన విధంగా ఎవరు ఏజెంట్స్ చేస్తారో వారి విత్తనాలు వేసుకోవాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సాయి శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మడుపల్లి లో కె.వి.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**• డాక్టర్ కోటా రాంబాబు**



మధిర ప్రజా జ్యోతి : మడుపల్లి గ్రామంలో కె.వి.ఆర్ హాస్పిటల్" ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు తెలిపారు. ఈ రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు బొడ్రాయి సెంటర్ నందు రామాలయం ప్రక్కన గల సిపిఎస్ స్కూల్ నందు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు డా.U.హర్షిత MS.గైనకాలజిస్ట్, డా.కోట రాంబాబు MS Gen, laparoscopic surgeon, డా.ఉమా శంకర్ వైద్యసేవలు అందిస్తారు. ఈ క్యాంపు నందు గర్భిణీ స్త్రీలకు, సంతానం లేని వారికి, కిడ్నీలో రాళ్ళు ఉన్నా మరియు ఇతర ఏ సమస్యలతో బాధపడుతున్న ఉచితంగా రక్త పరిక్షలు చేసి అవసరం అయిన వారికి స్కానింగ్ మరియు ECG ఉచితం గా చేసి అవసరమైన మందులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మిక్కిలినేని నరేందర్ కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :స్థానిక కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీలారాణి శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల,నరేంద్ర దంపతులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను అశ్వరదించిన సండ్ర



కల్లూరు నవంబర్ 15 ప్రజా జ్యోతి:కల్లూరు మండల పరిధి బత్తులపల్లి గ్రామానికి చెందిన బొగ్గుల.వసంత రెడ్డి ధనలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు సాయి వరుడు ప్రసన్నారెడ్డి వధువు సంగీతాల వివాహ మహోత్సవానికి హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నవ వధువులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెడకంటి రామకృష్ణ, కొర్ర రాములు, కొర్ర కృష్ణ, బొగ్గుల రామిరెడ్డి, తల్లపురెడ్డి శివరాం రెడ్డి,శ్రీనివాస రెడ్డి,శీలం.వెంకట రెడ్డి,ఉపేంద్ర,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల జయంతి వేడుకలు

**• పసుమర్తి ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహణ**





కల్లూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి :కల్లూరు స్థానిక టీటీడీ కళ్యాణం మండపంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ మరియు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్ట దయానంద విజయ్ కుమార్ చేతులు మీదగా తిరువూరు శంకర నేత్ర వైద్యాలయం నిర్వహించిన ఉచితమేగా నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులతో మిఠాయిలు పంపిణీ జరిగింది. మట్టా దయానంద్ అభిమానుల నడుమ తుమ్మల నాగేశ్వరావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాష్ట్రం అభివృద్ధిలో ఎన్నో పదవులు అధిరోహించి అభివృద్ధి కృషి చేశారని కొనియాడారు.ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి మండలంలో అశేష జన స్పందనతో పరీక్షలు ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డి.ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు,ఏనుగు సత్యంబాబు, సూర్యనారాయణ రావు, వీరబాబు, తోటకూర శేషగిరిరావు, లక్కినేని కృష్ణ, మచ్చ వెంకటేశ్వరరావు, ఎనుముల రుక్మిణి రాము, దామాల రాజు, బైర్ల కాంతారావు యు. రాంబాబు, వేమ దినకర్ ,మేకల రవి, జంగం నరసింహారావు, కుంచాల గురవయ్య, విజయరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ, ఉపేందర్ రెడ్డి



పాలేరు ఆర్. సి నవంబర్ 15 ప్రజా జ్యోతి: పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం శనివారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల. ఉపేందర్ రెడ్డి మండల పర్యటనలో భాగంగా కిష్టాపురం గ్రామానికి చెందిన మడవ సునీత,కొక్కిరేణి సతీష్, కొక్కిరేణి నాగమణి జూజూరాలపేట గ్రామం బక్కతట్ల వెంకటేష్ మంగళి తండా మాజీ ఎంపీటీసీ బానోత్ మంగ్య నాయక్ ఈశ్వర్ మాదారం అప్పల కోటమ్మ, షేక్ సైదులు, యారబోలు నారాయణరెడ్డి రాజుపేట్ట బజార్ మిట్టెగడపల గోవింద్ రాజుపేట గ్రామం సబ్బు యాంకమ్మ కుటుంబాలను పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలను మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక విజయం

**• బిజెపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నల్లగట్టు శ్రీనివాస్, బొడ్డుపల్లి ప్రసాద్**



తిరుమ లాయ పాలెం, 15, ప్రజా జ్యోతి :బీహార్ లో రౌడీయిజాన్ని గుండాయిజాన్ని తిరస్కరించి ఎన్డీ యే ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధికి ప ట్టం గట్టా రు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా జరుగుతున్న పురోగతి ఇకపైనా కొనసాగించాలని నిశ్చయించుకున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్ నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్డీయేకు బంప ర్ మెజారిటీ ఇచ్చారు. బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు కానీ, కాంగ్రెస్ మాత్రం ప్రతి ఓటమికి ఎన్నికల కమిషన్ ను దోషిగా చూపించే చౌకబారు రాజకీయాల్లోనే మిగిలిపోయింది. జూబ్లీహిల్స్ లో మజ్లిస్ తో చీకటి ఒప్పందాలు, కోట్ల రూపాయలు డబ్బులు పంపిణీ చేసినందుకే కాంగ్రెస్ గెలిచింది. ఎలక్షన్ కమిషన్ పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకు లు ఇప్పుడు సమాధానం చెప్పాలి ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతుంది. తెలంగాణలో బీజేపీ ప్రభంజనం వస్తోంది. మేము వెనక్కి త గ్గం, రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీ ధర్ రెడ్డి సహకారంతో వారి సూచనలతో పని చేస్తామని ఖమ్మంలో బీజేపీ శ క్తిని ఎవరూ ఆపలేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపుతామని ఎప్పుడు ఎ న్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం అని జి ల్లా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని కర్రు కాల్చే వార్త పెడతారని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు.....





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పార్టీలకు,కులమతాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో శనివారం ఖమ్మం రూరల్ మండలం ఎద్దులాపురం మున్సిపాలిటీ పరిధి ఎనిమిదవ డివిజన్ కోట నారాయణపురం లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్ల కోసం పేదలు పదేళ్లుగా ఎదురు చూశారని, వారి ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. తొలి దశలో రూ. 22,500 కోట్లతో మంజూరు చేసిన 4.5 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ దామల కిరణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చిన్నబోయిన వెంకటనారాయణ, కందుకూరి వెంకటనారాయణ, 8వ డివిజన్ అధ్యక్షుడు సంఘాని వెంకటేష్, మౌలానా, బొమ్మ గోపాలకృష్ణ, వాసు, సైదులు, మాధవరావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

## భద్రాచలంలో ముగిసిన ఐటీడీఏ విస్తృతస్థాయి సమావేశం

- ♦ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పలు అంశాలపై చర్చ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమైన విస్తృత సమీక్ష సమావేశం రాత్రి 8 గంటలకు ముగిసింది. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సుదీర్ఘ చర్చ కొనసాగింది. ఐటీడీఏ పరిధిలో ఆదివాసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ప్రణాళిక ప్రకారం మౌలిక వసతులు కల్పించాల్సిందిగా ఉన్నతాధికారులకు సూచించారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం నగరంలోని మామిళ్ళగూడెం 49 డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రశాంతమైన ఖమ్మం కోసం ప్రజాప్రభుత్వ పనిచేస్తుందని, నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు,శనివారం స్థానిక 49 డివిజన్ మామిళ్ళగూడెం లో మున్సిపల్ సాధారణ నిధులు 247 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికంగా ఉన్న వృద్ధురాలిని మంత్రి అప్యాయంగా పలకరిస్తూ పింఛను వస్తుందా, సన్నబియం ఇస్తున్నారా అని ఆరాతీసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాభివృద్ధి లో నా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, పది కాలాల పాటు నాణ్యత ఉండేలా భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా అభివృద్ధి ఉంటుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజా భాగస్వామ్యం తోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి అని అన్నారు. ప్రజల అంగీకారంతోనే నగరంలో రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరిస్తే, నష్టపోయే ప్రజలకు మంచి పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,స్థానిక కార్పోరేటర్ దుద్దూకురి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం రింగ్ సెంటర్లో తుమ్మల జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి నవంబర్15(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల పరిధిలోని గంగారం గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రదాత మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి(మధుబాబు)ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ తుమ్మల అనేది నినాదంతో ఉందని, ఏ పదవిలో ఉన్న అభివృద్ధి కోసం పోరాడే మహనీయుడని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుని అభివృద్ధికి దోహదపడాలని, ఆ భగవంతున్ని ఆయన అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చెన్నకేశవ రావు,యామాల ముత్యాలరావు, కావేటి అప్పారావు,బండారు మారే శ్వరరావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్,జల్లిపల్లి వాసుదేవరావు,కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని, వెంకటేశ్వరరావు, ఊకే చలమారావు,కోటా శీను పాల్గొన్నారు.

## తాసిల్దార్ ఆదిరాజు సీతారామరావు భౌతిక న్యాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం జిల్లా ప్రధాన ఆసుపత్రి లోని మార్చురీకి వెళ్ళి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంత తహసీల్దార్ ఆదిరాజు సీతారామారావు భౌతికకాయాన్ని సందర్శించారు.దివంగత విశ్రాంత తహసీల్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నరేందర్,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మల జన్మదిన వేడుకల్లో అడపా అనిల్ చౌదరి..



**తల్లాడ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు అలుపెరగని శ్రామికుడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ దూరందరుడు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ విభాగం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలను తుమ్మల నాగేశ్వరావు అందిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తిపై తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ తుమ్మల నాగేశ్వరావు చేసిన సేవలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొనియాడినారు. జన్మదిన వేడుకలలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు వారు వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.